వైశ్య యువజన సంఘ స్థాపన

(పిఠాపురం)

[illegible]

వివాహదానము

[illegible]

కరసంపేట (శా. పాఖాలు). [illegible]

రేవాసంస్థానములో అరెస్టులు

[illegible]

గ్రామజనులలో ఆత్మరక్షణకై ప్రచారము

ఇండియా ప్రభుత్వమువారు రాష్ట్రప్రభుత్వములను కోరుట

గ్రామజనులలో ఆత్మరక్షణ ప్రోత్సాహమును పోషించుటకై ఇండియా ప్రభుత్వమువారు కొన్ని పరిపత్రికలను జారీచేసినారు. [illegible]

[illegible]

పరాకటంత్రినియామకము

[illegible]

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర అధిక జ్యేష్ఠశు॥ ౧౩ గురువారము

మహిళా మహాసభ

ఎనిమిదవ ఆంధ్రమహిళా మహాసభ ఆంధ్రమహాసభతో పాటు ఓరంగలు జిల్లాలో ధర్మవరగ్రామములో జరిగెను. మాకింతవరకు అహ్వాన సంఘాధ్యక్షురాలి యుపన్యాసమైనను గానీ, తీర్మానాలు కానీ లభించలేదు. ఒక అధ్యక్షురాలగు శ్రీమతి. రంగమ్మ ఓబలరెడ్డిగారి యుపన్యాసమే లభించినది. అందుచేత దానినిగురించి మాత్రమే చర్చింతుము.

అయితే చర్చించుటకు పూర్వము "మీజాన్‌" ప్రతిలో 'ఆంగ్ల రీడర్‌' లో [illegible] విషయాన్ని గురించి వ్రాసినసంపాదకీయమును గురించి ఒకమాట చెప్పవలసి యున్నది. మున్ముందు 'రీడర్‌' లో శ్రీమతి రంగమ్మగారి అధ్యక్షోపన్యాసమునుండి కొన్ని భాగములను ఉదహరించినారు. అంతేకాక మాకు లభించిన ప్రతిలో లేని సంపాదకీయమందు ఇతర విషయములను కూడా అధ్యక్షురాలి యుపన్యాసమునుండి ఉదహరించినారు. అవికూడ మాకు లభ్యమైన ప్రతిలోలేవు. ఇదేమి చిత్రము! 'మీజాన్‌ రీడర్‌' వారికొరకొక ఉపన్యాసమును మాకొరకొక ఉపన్యాసమును శ్రీమతిగారు సిద్ధముచేసి యుంచినారా యేమి? బహుశా 'మీజాన్‌ రీడర్‌' వారు గత సంవత్సర ప్రతిని సంపాదించుకొని ఈసంవత్సరోపన్యాసమును అంతగా పరిశీలింపక పాత యుపన్యాసమునే చర్చించినారో యేమో! 'మీజాన్‌ రీడర్‌' వారు ప్రభుత్వ ప్రతికలలో లేదిలలోలతప్పులు, అధికారుల సంతకాలు లేనితప్పులు, అంకెలతప్పులు, యితరములగుతప్పులను పట్టుచుందురు కాని వారేల యీతప్పుచేసిరో [illegible]!

ఇక ప్రస్తుతం అనుసరాము.

శ్రీమతిగారు స్త్రీల మహాసభను పురుషుల మహాసభనుండి విడదీయవలెనని దానికి కొన్ని కారణాలుచూపినారు. వారిఅలోచన సమంజసముగా నున్నది. పురుషమహాసభతో లంకెవేసుకొంటే స్త్రీల మహాసభ ఒకచిన్న అనుబంధసభగానేయుండును పురుషుల అనుగ్రహాధీనములోనుండును డబ్బునకై వారివద్ద చేయిచాచవలెను. వారిసభజరుగు విరామ కాలమందే స్త్రీలు తమ సభను చేసినామనిపించి బయటపడవలెను ఇట్టి వెన్నెన్నో ఇబ్బందులుకలుగును కాని వారు స్త్రీలు ద్రవ్యమునుకూర్చవలెను, వాటి లెక్కలను సవ్యముగా ఉంచవలెను బాగా ప్రచారముచేయవలెను. ఇట్టిశ్రమలుకూడ వారికి కలుగును. అధికారాలతోపాటు బాధ్యతలు అంటుకొని యుండును.

స్త్రీల యభ్యుదయానికి జాతిమత విభేదాలను పరిగణింపక సోదరభావముతో నిజమైన హృదయపూర్వకమైన కార్యదక్షతతోకూడిన సమానదృష్టి [illegible] శ్రీమతి వహించిన బీరారు యువ రాణి దుర్రేషహావారు రాణీగారు మంచి సహాయము చేయుచున్నారు. ఏ. ఆర్. [illegible] చేయుచున్నారు. దాయీల శిక్షణ స్థానాలను ఏర్పాటు చేయు చున్నారు. హైదరాబాదు స్త్రీలమహాసభలో [illegible] పాల్గొనుచున్నారు. మరియు శ్రీవారి భావములుకూడా చాలావిశాలమైనవి. ఘ. వ. శ్రీయువరాణీగారు ఇదివరలోనే బాల్యవివాహములను నిషేధింపవలెనని అభిప్రాయమిచ్చియుండిరి. కాని మనగ్రహచారముచేత హిజ్రీ ప్రారంభమునకున్న పూర్వకాలపు శాసనసభాసభ్యులేబహుళముగానుండుట చేత స్థానిక శాసనసభలో అట్టి శాసనము ఎగురగొట్టబడెను. రాజభక్తిగల జనులు శ్రీ శ్రీ యువరాణిగారిఆదర్శమును పాటింపవలసియుండెను. అట్టి వారి అవలంబనముకలిగిన స్త్రీజనోద్యమము మంచి భావిదశకలదని తలతుము.

మనరాష్ట్రములో స్త్రీవిద్య నూటికి ఒకరికే ఉన్నదనియు, తిరువాన్కూరులోని స్త్రీలలో నూటికి ౩౦ మంది విద్యావతులును, కొచ్చిన్‌లో నూటికి౮౦ మంది విద్యావతులును ఉన్నారనియు శ్రీమతిగారు తెలిపినారు. అదినిజమే. తిరువాన్కూరు కొచ్చిన్ సంస్థానాలలో స్త్రీలకు సంఘమందు మంచి గౌరవముండుటయు వారు పర్దాలులేక, గుండాలభయములేక సుఖముగా సంచరించుటయు కూడా అధ్యక్షురాలన్నట్లు సత్యమగు విషయములే. మనరాష్ట్రమందు అన్నిలోపాలకు ముఖ్యకారణము స్త్రీల గోషాపద్ధతి. ఇదెంతవరకుండునో అంతవరకు మన రాష్ట్రస్త్రీలు వృద్ధికిరారు. మ. ఘ. వ. నిజాంగారి పట్టపురాణీగారును, ఘ. వ. శ్రీ బీరారు యువరాణీగారును, శ్రీ నీలోఫర్ రాణీగారును పర్దాలు బుర్ఖాలులేకుండా స్త్రీ జనముద్ధరించుటకు మంచికృషిచేయుచున్నారు. ఈరాష్ట్రములో పైముగ్గురు ప్రప్రథమ మహిళాలలామలు. వారికన్నమించినవారు మన రాష్ట్రములోలేరు. అట్టివారికిలేని పర్దాపట్టింపును ఇతరులు, వారుహిందువులు కానీ మునల్మానులుకానీ, ఏలకలిగియుండవలెనో యేమో?

స్త్రీవిద్యా లోపమునకు శ్రీమతిగారు రెండుకారణములుచూపించినారు. ఒకటి పురుషులకు శ్రద్ధలేకపోవుట, రెండవది ప్రభుత్వమువారి ఉదాసీవిధానపద్ధతియుండవచ్చును. మనరాష్ట్ర విద్యావిధానమువలె చిక్కులతోకూడినదన్న ప్రపంచమందెచ్చటను మరేదియులేకుండవచ్చును. ముందుకాలములో రాజ్యాంగశాసనము కార్యరూపము దాల్చిననాడు ఈపనుల్లో మార్పులుజరుగుట భగీరథప్రయత్నముకన్న మించినదగును. ఉస్మానియా విద్యాపీఠమును గురించి చర్చించుటకు శాసనసభ కధికారమేమియులేదు. భాషాబోధనను గురించి కూడా భావిశాసనసభ చర్చింపజాలదు. ఇకరానున్న ఏదేండ్లలో "అంతా ఉర్దూమయమే జగమంతా ఉర్దూమయము" అయిపోవుచున్నది ఈసమస్యపై ఆంధ్ర మహారాష్ట్ర కర్ణాటకులు తృప్తిపడునట్లు చేయుట ప్రభుత్వమువారి ప్రథమవిధి ప్రజలద్రవ్యము ప్రజలవిద్యకెట్లు వినియోగముకావలెను? అందుప్రజల అభిప్రాయానికిని స్థానముండవలెనా వలదా?

ఆంధ్రులు యీరాష్ట్రములో అన్ని వర్గాలవారికన్నను వెనుకబడినారు. సంఖ్యలో మాత్రమే ఆంధ్రులుఅగ్రస్థానము వహించుచున్నారు. పన్నులిచ్చుకొనుట [illegible] యాలలో మనకు స్థానములేదు. ఈదుర్గతిని బాపుటకు మనము మహాసభలలో పోటుకూతలుపెట్టి, చిందులుత్రొక్కితే అదికుండేల్లకు తాటాకులచప్పుడువలెనుండును, హైదరాబాదు ప్రభుత్వము జెరికో గోడలవంటిదికాదు పూర్వము జెరికో గోడలు మహాధ్వనులచే కూలిపడెనట. సింగినాదాలు జీలకర్రసింగినాదాలే కాని ఇతరముకావని అందరునూగుర్తింపగలరు. కావుననే శ్రీమతి రంగమ్మగారు స్త్రీజనోద్యమము వృద్ధికిరావలెననిన్ని అవిశ్రాంతకృషిచేతనే సాధ్యముకాదని ఘంటాఘోషముగా తెలిపినారు.

మొత్తముపై ఈయుపన్యాసము గత సంవత్సరోపన్యాసమువలె ఉత్తమస్థాయిలోనున్నది. అందుకు శ్రీమతి గారికి మాధన్యవాదాలు. శ్రీమతిగారిఅధ్యక్ష్యములో మనఆంధ్రస్త్రీ జనోద్యమము తొందరగా వృద్ధికిరావలెనని కోరుచున్నాము.

మనఆంధ్రులు

పల్లెలలో [illegible] పాటుపడుటయే సంఘనియమాలలో నున్నట్లున్నది - ప్రతిసారస్వతాదులప్రధానరంగములలో స్థానమేర్పర్చుకొని ఆంధ్రులజాతీయత కాపాడువారము మేమేఅని ఒకరు, హిందువుల [illegible] మేమేబాధ్యులమనియింకొకరుచెప్పుచున్నారు. కానియొక్కరును యథార్థమైనట్టి మార్గమును చూపరు - పల్లెప్రజలు తినటానికి తిండి కట్టటానికి బట్టకరువై దురాచారాలలో విద్యావిహీనులై మూఢభావాలను దాసులైయున్నారు. వారలను చూచే నాథుడేలేకపోయెను - వారియార్తనాదము నాయకుల మనువారిచెవిలో పడుటకు లేదేమో పాటకాదు - ముఖ్యముగ మనవాళ్లలో ఐకమత్యములేదు - స్వాభిమానమున్నది - కాని సంఘీభావము శూన్యము. అసూయమత్సరాహంకారము, గర్వము, యివన్ని సంఘీభావాన్ని ధ్వంసముచేస్తున్నవి - ఇవన్ని చక్కపెట్టుకొనవలెనంటే పర్యటనచేసి బోధచేయవలసియుండును - [illegible] విమర్శ కొన్నట్లు ఉపన్యాసాలు యిచ్చియేబోవునట్టివాళ్లు [illegible] మిడిమిడిజ్ఞానముకలవారు [illegible] నిక్కపోట్లాడుతూ ఎప్పుడూ [illegible] లో ఎగిరేవారైతే, ఆంధ్రులు బాగుపడజాలరు. సిని మాలు, క్లబ్బులు, ధనవాలు, స్నేహితులు, అందరూ [illegible], పత్రికలు, గడీలు, [illegible] నామాలు [illegible] ప్రాచీనాదేవుర్యర హృదయాలుకూడ నాయకుల [illegible] నాకర్షించవలెను - ఇంతమాత్రాన [illegible] లేదనుట లేదు - కాని విద్వత్తు, త్యాగము, [illegible] భోగలాలసతవదిలి మనలోనున్న లోపములను సవరించుకొనుటకై పట్టుదల బూనవలయును - మనవాళ్ళమనము గౌరవించుకోము చెప్పుడువాక్యములు [illegible] కలుపెట్టినంత [illegible] మనుష్యమాత్రులైనందువలన కల్గినలోపాలను సరించుకొనుటకు [illegible] మనము గౌరవించుము - మనలోయెవ్వరికీవారే నాయకులు అందుకొరకు అందరు నాయకులై ఒకేస్థానములో ఉంటారు - వీళ్ళలోయెవ్వరికినివీరే రాష్ట్రములలో గౌరవముండదు మనలోమహాత్ములు మేధావులు లేకకాదు - చాలమందిఉన్నారు. కాని మన [illegible] గౌరవముయివ్వము లేదు - మనవారు ప్రతివారితో [illegible] యున్నారు - శారీరకముగ దుర్బలులు, మానసికముగా మరభిమానులు యివన్ని మనలోనిమాటలు, ఒకరిమొండరముఅంతవాళ్ళముకేవలముకోవలెను మనసాయకులకు అఖండగౌరవమిచ్చి అంతరంగికకలతలను మనస్ఫూర్తులు అంతమొందించాలె, ఆంధ్రులు అవిరూడ ఒకపవిత్రమైనజాతి - హిందూదేశములో [illegible] మైనభాగమునిచూపెంచాలె ఇంకొక ప్రకర్షణాటకులతోను తెలియకుండదనేమో [illegible] కలతోను మిట్టికొను అంటూను - ముఖ్యముగ మనలో ఓర్పు, శాంతస్వభావము, తనజాతికి సహజమైన మార్గమునయు, కౌశల్యము సౌభాగ్యాన్ని అభివృద్ధిపర్చాలె - యింకను నాయకులు [illegible] ప్రచారము చేయవలెను -

జి. వెంకటకృష్ణారెడ్డి, నారాయణపురం

మహారాష్ట్ర [illegible] జాతిమహాసభ పర్బణీలో ఈ నెల ౩౦, ౩౧ తేదీలలో జరుగును. దానికధ్యక్షతవహించుటకు డాక్టర్ బి. ఆర్‌. అంబేద్కరుగారు హైదరాబాదుకు ఆనాడువచ్చి ఇచ్చటినుండి మరునాడు పర్బణీకెళ్లుదురని ఒకవిలేఖరుడు తెలుపుచున్నారు.

విజ్ఞానవర్ధని.

• సున్న

గణితశాస్త్రములో పాశ్చాత్యులభాషలలో పదిలక్షలకు మిలియనుఅనుపేరున్నది - తర్వాతి సంఖ్యలకుపేరులేవు హిందువులకంకెలలో అర్బుదం, పద్మం, సముద్రము, శంఖం - మహాశంఖం అని యెన్నెన్నో పేరులున్నవి - గణితశాస్త్రములో సున్నకనిపెట్టినది హిందువులే - ఇతరజాతులలో తొమ్మిదితర్వాత పదికొక అంకె పదకొండుకొక అంకె అట్లేచేర్చినంతవరకు కొత్తకొత్తఅంకెలు చేసుకుంటూ వెళ్లినారు - హిందువులు సున్న కనిపెట్టి ప్రపంచవిజ్ఞానానికి అపారంగా తోడ్పడినారు - ఈ సున్న లేకుంటే ఈనాటిసైన్సు అంతా సున్న గానేఉండేది - హిందువులు రేఖాగణితాన్ని (జ్యామెట్రీ) మొట్టమొదట కనిపెట్టిరి - బీజగణితాన్ని (అల్‌జిబ్రా) కనిపెట్టింది వీరే.

... ...

• చిలుము

ఇనుము తొందరగా చిలుముపట్టుతుంది - [illegible] అట్లుపట్టకుండా చేసేదానికి ఏపూతనుకూడా ఇంతవరకు కనిపెట్టలేదు - ౧౬౦౦ఏండ్లక్రిందట ఉత్తరహిందూస్థానంలో రాజదేవుడు అనే రాజు రాజ్యం చేస్తుండెను - అతడుఒక ఇనుపజయస్తంభాన్ని నిలబెట్టించెను - దాన్ని ఎట్లు సిద్ధంచేయించినాడో యేమో నేటివరకుఅది గాలి, వాన, యెండలలో ఉండినను దానికిచిలుము అన్నమాటలేదు - ఈరహస్యం అతనితోనే అంతరించింది.

... ...

• మాంసము

సిక్కులు ఔరంగజేబు కాలమువరకు సాత్వికప్రధానులై సాధువులైయుండిరి - కాని వారిపై అత్యాచారాలు ఎక్కువయ్యెను - వారిగురువుకు కానేనూకలో కాల్చిచంపిరి - గురువుకుమారులను సజీవముగా ఒకగోడలోనిలబెట్టిపూడ్చిచంపిరి - అప్పుడు సిక్కులకుగురువుగా "గురుగోవిందు" అనేవారు ఏర్పడిరి - సిక్కుజాతిని యుద్ధజాతిగా, [మిలిటరీ సిక్కుగా] చేయుటకుంటే ఇకమనము సర్వనాశనంఅగుదుమని వారికి బాగాతెలుసునకచ్చెను - వెంటనేఒకఆజ్ఞను ప్రకటించిరి - "సిక్కుజాతివారందరును విధిగా మాంసముతినవలెను" అని శాసించిరి - సిక్కులు మేకలను గొర్రెలను ఖడ్గముతోఒకవేటుతో రెండుతుంటలుచేయుదురు - అట్టిదానిమాంసమును వారారగింతురు - శ్రీగురుగోవిందు గురువుగారి కాలమునుండి సిక్కులు మాంసముతిని యుద్ధజాతి అయిపోయింది.

... ...

• చిదంబర రహస్యం

మనలో "ఏమిన్నీలేదు" అనేదానికి చిదంబరరహస్యంఅనేసామెతఉన్నది, ఎందుకుపనికిరాని సాధారణవిషయాన్ని ఏదో గోప్యంగానుంచిదానికెంతో ప్రాముఖ్యతయిచ్చుటకును చిదంబరరహస్యం అందురు. ఈసామెతఎందుకువచ్చిందంటే చిదంబరక్షేత్రములో నటరాజదేవాలయాంతర్గతముగుహవలె మొకటిఉన్నది. అందునటరాజస్వామివిగ్రహమున్నది - అందుమరొకగదిఉన్నది. దాన్ని రహస్య గృహఅనియందురు - అందువిగ్రహమున్నాలేదు శివుడుఆకాశ[శూన్య]రూపముతో అందు వసించుచున్నాడని చెప్పుదురు - అందుచేతశివునిలింగాకారముకూడా అందులేదు. ఈకారణంచేత చిదంబరరహస్యంఅనేసామెత ప్రసిద్ధికివచ్చినది -

... ...

ప్రభుత్వపు బ్రాడ్ కాస్టులలో నెహ్రూగారి వచనముల ఉపయోగము

నెహ్రూగారి ఆక్షేపణ

పండితజవహర్లాలు నెహ్రూగారు మొన్నటితేదీ సవాగర్[ములు]నుండి ఈక్రిందిప్రకటనచేసినారు:

కొంతకాలమునుండి నామిత్రులు కొందరు విశేషముగా బొంబాయిలోనుండువారలు ప్రభుత్వాధికారప్రతినిధులు నావచనము, నాయుపన్యాసములలోనిచేదాప్రకటనలలోవిభాగములను ఉపయోగించుకొనుచున్నవిధమును నాదృష్టికి తెచ్చుచున్నారు - ఈవిశేషమైన ప్రచార ప్రయత్నములను చాలమట్టుకునేనింతవరకు చూడలేదు - కానిఅవి ఎట్లుండునో గ్రహించుటకు చాలినంతసమాచారమునువిన్నాను - నేనునేటినుండి చూరముగాతొలగిపోయియున్నానో, అట్టిదానిపైనన్ను ప్రమాణముగ ఎత్తిచూపుతూవద్దతియంత అన్యాయము మరొకటియుండబోదని నాతలంపుఅని నేనుచెప్పవలసియున్నది - నేను కాంగ్రెసుసభ్యునిగానైన లేక స్వతంత్రుడనుగ గాని ఏ యుద్ధసంబంధ కార్యములలోగాని ఇప్పటి ప్రభుత్వ ప్రతినిధి సంస్థలతో ఏవిధముగ గానికలిసి పనిచేయుటకు సంపూర్ణముగా ప్రతికూలుడనని చాలమందిఎరుగుదురు, లేక ఎరిగియుండవలెను మనదేశమునకుఇపుడు గొప్ప విపత్తుసమయము - ఈసమయమున శత్రువు నెదుర్కొనుటకును, సాధారణపరిపాలన జరుపుటకును బాధ్యత ప్రజాప్రతినిధులకుభారతీయులకేవహించవలెనని నేను శ్రద్ధతో కోరియుంటిని - జాతియగౌరవమునకును, యిప్పటిపరిస్థితిని ప్రయోజనకరముగ నెదుర్కొనుటకును ఇదియొకటే మార్గమై యుండెను - నేటియుద్ధములో జాతీయములు వహించగలనిజమైనప్రజల ప్రభుత్వముమాత్రమే పని చేయగలదు - నిజముగా విదేశీయ ప్రభుత్వము అట్టి పనిచేయజాలదు - నిజముగా విదేశీయ ప్రభుత్వము అట్టిపనిచేయజాలదు. ఆభారమును వహించుటకు ఎంతమాత్రముచేత గానికతనమును భారతదేశములో బ్రిటిషుప్రభుత్వము బుజువుచేసికొనినది - అయినప్పటికిని బ్రిటిషుప్రభుత్వము ఈ బాధ్యతను వదలుకొనుటకుగాని భారతీయప్రజల కధికారమునిచ్చుటకుగానినిరాకరించి, తనయిష్టముకచ్చినట్లు చేసికొనుచున్నది -

అట్టిపరిస్థితులలో మనము ఈప్రభుత్వముతో సహకరించుటతో చేరజాలము - ఈమాటను స్పష్టముగ నేనేమ ప్రజలకు ఒకరిపై ఆధారపడవలదనియు, స్వతంత్రమానవులై స్వాతంత్ర్యయాసరేపరులుగా నిలచి రక్షణభారము వహించవలెనని యుద్ధప్రయత్నమందే [illegible] కాని నావచనములను వాటిసందర్భమునుండి విడదీసి నేనుఏకాంగ్రెసువారలతో కలిసి ఏయుద్ధప్రయత్నముందితో లేని యుద్ధప్రయత్నములకే సహాయముకావలెనని ప్రచారమును, విజ్ఞప్తిని చేయుటకొఱకు ఉపయోగించినారు, ప్రజలకార్యములందువిగిర మేమందరమును పలుమారులు ఈవిధముగ మామాటలకుకలిగిన అర్థమును కల్పించుచుండ బాధపడుచుండవలసి యున్నది - దానికిమేము ఓర్చుకొనవలసియున్నది - కానిఒకవ్యక్తిని తమకనుకూలముగావాడుకొనుటలో యిదియొకక్రొత్తపద్ధతి -

నాఅభిప్రాయములను నిజముగా ప్రచారము చేయదలచినకోరుచున్నచో, ఇటీవలిఅఖిలభారత కాంగ్రెసుపరిషత్తుయొక్కతీర్మానములను (వాటిలోకొన్నిటిని నిషేధించినారు -) బ్రాడ్‌కాస్టుచేయవలెను - ఈపనిని ఇంతకంటెబాగుగాచేయవలెనన, ఎక్కడినైన ఎప్పుడైన, అక్కడక్కడనైన అపుడెట్ల, మనదేశముపై బ్రిటిషుఅధికారముండుటయే ఈదేశములోఅరిష్టములకుకారణమను నావిశ్వాసమును మరలమరల ప్రకటించుచుండవలెను. యుద్ధమున్నను లేకున్నను ఈ బ్రిటిషుఅధికారము పోవలెను - అపుడుమనసమస్యల పరిష్కారమునకు నిజమైనప్రయత్నము చేయుటకగును -

---

మా చౌకఅమ్మకమువలన మీరు ఏల లాభమును పొందరు?

స్త్రీలకు:- అందమైన బెనారస్ చీరలనుండి మొదలుకొని చేతిరుమాళ్లవరకు అన్నిరకాలు.

పురుషులకు:- ఉత్తమమైన 'బర్‌బెర్' ట్వీడ్లు మొదలుకొని నూలు మేజోళ్లవరకును, పిల్లలకు ఫ్రాకులు, మగపిల్లల సూట్లు, గాదాపు కొను ఖరీదుకే అమ్మబడును.

త్వరగా దయచేయండి.

కేవల్‌రామ్ కింగ్స్‌వే హైదరాబాదు.

రాజగోపాలాచారిగారి ఉపన్యాసము

వేదికపై యిసుకచల్లుట రాళ్లువేయుట

మద్రాసురాష్ట్రములో మధురలో తేదీ ౧౬ మే ఉదయము సాయంకాలము శ్రీ రాజగోపాలాచారిగారు తమ ఉపన్యాసమును ఉపన్యసించిరి. సుబ్రహ్మణ్యముగారు అధ్యక్షత వహించిరి. దాదాపు ౧౦ వేలమంది సభకు వచ్చిరి.

సభముగిసిన తర్వాత అందరును ఇండ్లకు పోవునప్పుడు కొందరు ఉపన్యాసవేదిక వద్దకు పాకిస్థాన్ వ్యతిరేక నినాదములను, రాజాజీవ్యతిరేక నినాదములను చేయుచుపోయిరి. ఒకడు ముందుకువచ్చి రాజగోపాలాచారిగారికి కొన్ని ప్రశ్నలుగల పత్రమునిచ్చి, వాటికి జవాబులను కోరెను. ఆ సమయమున జవాబు చెప్పుట ఎంతకష్టమో బహిరంగసభలను ప్రశ్నోత్తరపద్ధతిపై జరుపుట ఎంత కష్టమో రాజగోపాలాచారిగారు సూచించిరి. ఆ యువకులల్లరిమూకలలో నినాదములు గోలచేయుచు వేదికవద్ద చేరిరి. వేదికమీదికి ఇసుకచల్లు చు రాజగోపాలాచారిగారికి వ్యతిరేకముగ నినాదములు చేసిరి.

ఆచారిగారు కొంతవరకు శాంతముగా నుండిరి. కాని ఇంకను గోల హెచ్చెను. వేదికమీదరాళ్లు వేయబడెను. అప్పుడు ఆచారిగారు ఆ గుంపులో ఉన్నవారివైపు తిరిగి "మీరు ఎన్ని రాళ్లువేయుదురో వేయుడు. నేను సిద్ధము" అని చెప్పిరి. పిమ్మట ఆచారిగారు మరలవేదికపైకెక్కి కొన్ని గొప్పలుచెప్పదలచిరి. కాని జనులు కూర్చుండ వలసినదని విన్నవించిరి. జనులు కూర్చుండిరి. కాని అల్లరిమూక మాత్రము అణగలేదు.

ఆచారిగారు జనులను శాంతముగా నుండవలెనని ఉపదేశించిరి. అల్లరి తగ్గిన తర్వాత జనులు వెళ్లిపోయిరి.

ఆచారిగారు ఆ రాత్రి మధురకలెక్టరు గారితో కలిసి భోజనము చేసిరి.

హూరులపై పోలీసులవేట

సింధురాష్ట్రములో హూరుజాతివారి దురాగతములు కోర్టి ఖైర్పూరుల మధ్య చిన్నరైలు మార్గమున జరుగుచున్నట్లు ఈ ఉత్తరువుల వలన తెలియుచున్నది. కరాచీ దళ్లా, డబ్ల్యు, ఆర్ మూసరి ఇందుకొరకు ప్రకటించిరి. రైల్వే పనులకు రక్షణను సమకూర్చుటకు పోలీసులను సింధుప్రభుత్వము వారు పంపినట్లు తెలియుచున్నది.

పంజాబు మెయిలు దోపిడి అనంతరము పోలీసుల దోపిడి గాండ్రను వెంటాడి యున్నట్లు గత వార్తలవల్ల తెలిసియున్నది. మంగళవారము రాత్రి స్పెషల్ డ్యూటీ మీదనున్న జిల్లా మేజిస్ట్రేటు సేంద్రియుగారు ఒక సాయుధ పోలీసు దళముతోను, సింధు రాష్ట్ర గుర్రపు దళముతోను బయలుదేరిరి. హూరులు దాగియుండు తావులను తెలిసికొనుటకు ప్రయత్నించిరి.

ఇంతలో పోలీసువారు పదిమందిని పట్టుకొని బందిపోటుదొంగలను పట్టుకొనిరి. ఇరువురు తీవ్రగాయములు పొందిరి. దొంగలలో ఒకడు చావు దెబ్బలు తినెను, మరియొకడు పోలీసువారికి చిక్కెను. దొంగలు వారి తుపాకులు కొంతవరకు పట్టుబడినవి. చిక్కిన దొంగలు వారికి బుద్ధిచెప్పిరి. ఇదేరాత్రి పోలీసువారు ఒక గ్రామమును ముట్టడించిరి. అక్కడ ఒక గొప్ప దొపిడి గాండ్ర గుంపు ఉన్నట్లు పోలీసులకు తెలిసెను. పోలీసుదళము దొంగలను చుట్టుముట్టెను. అందులో కొందరు దొంగలు తప్పించుకొనిరి. మిగిలినవారు పారిపోయిరి.

మరునాడు ఉదయం పరిసరరాష్ట్ర పోలీసువారి పదవ దళము ఒక టెంప్రరీ పత్రమువారి దళముతో కలిసినది. గురువారము రాత్రి ఈ దొంగల గుంపులో చాలమంది తుపాకులతో చంపివేసిరి. పోలీసులు వారిలో ముగ్గురు చనిపోయిరి. ఇద్దరు గాయపడిరి. త్రివిధగాయములు పొందినవారిని దొంగలను చంపిన పోలీసులకు బహుమానములను ఇచ్చెదరు.

మేజస్ట్రేటు గారి ఆజ్ఞ

నవాబు షా జిల్లా మేజస్ట్రేటుగారు గవర్నమెంటు క్రింద ఒక ఉత్తరువును జారీచేసినారు. దానిప్రకారము పొలాలలో పెరుగుచున్న చిన్నగొడ్డుచెప్ప తిన్నదిమయిన మొక్కజొన్నలను కాని ప్రజలు ఉపయోగింపరాదని శాసింపబడెను. దీనికి కారణమేమనగా దోపిడి గాండ్రు ప్రజలచేలలో నివాసము ఏర్పరచుకొని చాలమంది ప్రజలను చంపియుండుటచే ఇట్టి శాసనము చేయబడెను" అని ప్రభుత్వము తెలుపబడెను.

బీహారులో పంటలవృద్ధికై ప్రయత్నములు

బీహారు ప్రభుత్వమువారు తమ రాష్ట్రములోని ...

హూర్ సంఘమువారి దౌర్జన్యాలు

సింధు రాష్ట్రములో హూర్ అను ఒక బందిపోటు సంఘమువారు అనేక సంవత్సరాలనుండి జనుల ...

ఆచారిగారి ప్రచారము

సర్దారు పటేలుగారి ప్రాతికూల్యము

...

చైనా రష్యాలయెడ సానుభూతి

...

ఆచారిగారి ప్రతిపాదన

...

౧౩వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ

ఇకపేట తిరువ్యాయి

... గ్రంథాలయములున్నవి, ఒక టివపాబు సాలార్జంగు బహద్దరు గారి గ్రంథాలయము. ఇందు హస్తవ్రాత ప్రతులు, అరబీ ప్రాత పుస్తకములు ఎన్నికలనో లెక్కింపలేదుకాని అవిరియుంచబడిన వీరువాలు మాత్రము ఇంచుమించు మాటలున్నట్లు సాక్షాత్కారము, మరి ముద్రితాంగ్ల గ్రంథములు ౧౦ వేలవరకున్నవి. ...

ఊపిరి ఆడని గోతిలో ఆరునెలల యోగసమాధి

కాశీహిందూ విద్యాపీఠమందు తత్వశాస్త్రాధ్యాపకుడగు డాక్టర్ ...

జి. రఘునాథ్ మల్

బ్యాంకర్

అబిడ్‌రోడు హైదరాబాదు దక్కను.

అన్ని రకముల బ్యాంకు వ్యవహారములు జరుపబడును.

బ్రాంచీలు:—

...వివరాలు
...చందా 2 కాలి రూపాయలు
... 3-00-0 ,,
ఉద్యోగులకు సంవత్సరచందా ఒకటిన్నర
గ్రామపాఠ 0-0-9
కవులకు ప్రత్యేకము
నిజాంరాష్ట్రపరిష
ఇంకా ఉన్నవి. వి.
గోల్కొండపత్రిక

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions

Best Medium For Advertisement

No 7 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 28-5-1942

...స్థులు

...జ తిరుగా యి

...నులో అవస్థలు

...మే ౨౦ తేదిన జర్మనుకార్మికు... ము మందిలోను కష్టములున్నవి ...కుంటబాగుగా లేకుండెను. ఇప్పు అవసరమైయున్నవి-" అని

...మెంటుసభలో చర్చలు

...పార్లమెంటుకామన్సుసభ మొగర తే ...కైవఫ్రడు ఉపప్రధానిఅట్లీ గారుయు ...గురించిచర్చప్రారంభించిరి. ఆసియా ...లోఅన్నిచోట్లను సేనలను సమృద్ధిగా ...ప బ్రిటిష్ప్రభుత్వమునకు సాధ్యముకా ...నియు, జపానీయులు తమ ఉద్దేశ్యమేమో ...చోట గాని బ్రహ్మాండమై ...ంచుటకవీలులేదనియుచెప్పిరి- అందు ...న పూర్వవిమానబలమును నౌకాబలము ...ను తిరిగిపొందగలుగువరకు ఊరకుం... భారతదేశములోను సిలోను సేన ...కలుగుచున్నవనిరి- జపానుఇండియాపై ...బాలేదాయనిరి సందేహమనిరి- ఆస్ట్రేలియాపై దెబ్బతీయవచ్చును, కొరల్ ...లో జపానుపైకిసిన దెబ్బపెద్దదే-ఆస్ట్ర... ...లియాఉపద్రవక్రమము ఆపలే ...దని ...బ్రిటిషుసేనలుఇం... భారతము ...వి, బ్రిటనునుండి ఇండి ... ...మిధుగను భూమిమిద ... సేనలు ...మండుటకు అవకాశములను సంపాదించు ...రనిరి- ఆస్ట్రేలియాపదమటిసము ...క వ్రాయుచుండక తీతమండిఉండే ...ద్రప్రాంతమంతయు అమెరికావారి ...అప్పగింపబడుటవల్ల ఆస్ట్రేలియావ్యవహా ...వారి కప్పగి...బడినదనియు ...ఇచ్చినవని ... సామగ్రులన్ని ...నిరి- లిబియాలో బ్రిటిషు జర్మనీ సైన్యము జర్మనీ ప్రదేశాలపైన బ్రిటిషువిమా... బ్రిటిషువారిదాడి ... జర్మను ...కువ గాపోకుండ ... నవా

...వ్యాపారాంతరము వింటర్టన్ గారు ... సమగ్రమైన సమాచారమును ...ని అడిగిరి-అందుకుఅట్లీగారు ... ...కూడదా అనుమాటను ఇప్పుడు ఇంకను జరుగుచున్న యుద్ధచర్యలను ...ంచుకొని నిర్ణయించవలెనని యుండు

...మే ౨౦వ తేదీ నాడుకూడ సాగెను-ఈ ...లో వాక్ డెలిమా గారు ఇప్పటియుద్ధ ...గాకు ... సంయుక్తరాష్ట్రముల ...దర్శకుడ చేయబడినవనిరి- జపా... ...నుండ మిత్రమండలి పైనిపుడు పాకిరి ...మైనదనిరి- ఇంతే ... ...నష్టము లైనవి- బ్రిటీషువా... ...చేయుటకై ... ...న్యాలజయవలెనుచున్నారు- కాని రష్యాను ...లో పెట్టుటకు జపాను-ముట్టడివలిబిజము ... ...గలదు! ఇప్పుడుజర్మనీ, ఇటలీ, జపాను ఇవన్ని ...ఒకట్టిగా తిరుగుబాటు చేయుచున్నట్లు ...ధరిపక్షపు రాజ్యములన్నియు ఒకటి

గాకపోవనిచో యుద్ధగతి ఇంకను సమగ్రముగా కుదురకున్నది-బర్మాలో బ్రిటిషుసేనలకు అహారము, నీరుచాలినంతలేదు-వారలు రాకపోకల సౌకర్యము లేకాళ్ళను చేయబడెను- వారలనుండు సామగ్రిని ధ్వంసముచేసికొని వారలు సామలదోమల బాధ అనుభవించుయుద్ధము చేయుచు వెట్టు నపద్భినిమ్ముకొయలమతిచు ఇండియాకు చేరుకొన్నారు-ఇదంతయువిమానాలు లేనందు కల్ల లేననిరి-

మరికొందరు విమర్శలుచేసి తర్వాత క్రిప్సుగారు రంగరికినిసమాధానమిచ్చిరి-జర్మనీ,ఇటలీలు తమ సేనలను సామగ్రులను కాముపంపింపవలసినచోట్ల కుపంపుటకుమార్గము లనుకూలముగా నున్నవని యు, జపానుకు సముద్రమార్గము అనుకూలము కాకున్నవనియు, జపానుకు సముద్రమార్గము అనుకూలము గాఏర్పడినదనియు, బ్రిటనుకు సౌకర్యములేకుండపోయినదనియు చెప్పిరి సందుకల్ల వారలుఏచోటికిగాని ఇంటవెంటనే సేనలను సామగ్రులను చేరవేసికొనగల్గుచుండ యావత్తుడికిపంపించబడునో ముందుగా తెలియక బ్రిటిషు సేనాధిపతి యవస్థపడుచుండెననిరి- ఇట్టిస్థితిలో ఇంకా ఎక్కువనష్టాలు బ్రిటిషువారికి కలుగకుండుటయే ఆశ్చర్యపడదగినదనిరి,

సింగపూరుపతనకారణాలను విచారణచేస్తేతి దోషబాధ్యతను ఇప్పుడుఇండియాలో యుద్ధమును డిపించవలసియున్న ప్రధానసేనాని వేవెల్ గారికిం తవరకుఅంటనో విచారించవచ్చినివ్వననియు ఇప్పుడు వేవెల్ గారిబాధ్యత గలోప్పటి భాగ్యము కాదనియు మరియుసింగపూరు సేనలో పనిచేసిన ... ఆస్ట్రేలియావారు పరస్పరదూషణములను ... యుద్ధమును ఇకముందు ...గించకుండపోగలరనియు అందువలన సింగపూరువిచారణమానుకొని ఆయుద్ధమువల్ల నేర్చుకొనదగినవిషయాలను నేర్చుకొను ఆచరణలో పెట్టుచుంటిమనియు క్రిప్సుగారు చెప్పిరి-

మాల్టాపై దాడులు ఇంగ్లాండుపైజరుగుచున్న దాడికంటెను ఎక్కువతీవ్రముగా ఉంటున్నవనిరి.

డైవ్ బాంబులవిమానాలు చేయించుటకై అర్డరులను గొరంలో ...చ్చిరిని యిప్పటికిని అవిఎక్కువ గాతయారు కానందుకు కారణాలను బహిరంగముగా చెప్పవీలులేదనిరి,

మహాత్ముని నూతనోద్యమము

కాంగ్రెసునకు మెహరాలిగారి ప్రబోధము

మెహరాలిగారు బొంబాయి కార్పొరేషను మేయరు కాంగ్రెసుసోషలిస్టు పార్టీనాయకుడు మే నెల ౨౦ తేదిసాయంకాలము పూనా కాంగ్రెసు ... జరిగినలో బహిరంగసభలో మెహరాలి గారుపన్యసించుచు గాంధిగారుత్వరలో నే ఒక క్రొత్తఉద్యమమును లేవదీయనున్నారనియు దీనిని గురించివారిప్రకటన వెలువడినవెంటనే ఆయుద్యమములో చేరుటకై కాంగ్రెసువాదసంపూర్ణవిశ్వాసముగల కాంగ్రెసుసభ్యులందరును సంసిద్ధులై యుండవలెననియుపల్కిరి

రేడియోద్వారా అమెరీగారి ఊరడింపులు

లండనులో మే ౨౪ తేది ఆదివారమువాడు "సామ్రాజ్యసంస్థాపనదినోత్సవ" సందర్భమున భారతమంత్రియగు అమెరీ గారు రేడియోద్వారా తమప్రజలకిట్లుపన్యసించిరి, —

"భారతదేశ స్వాతంత్ర్య విషయములో మేము చిత్తశుద్ధితోనుంటిమి- ఈవిషయమున మాకుగలసదుద్దేశమును భారతీయుల బుజువు చేయుటకేక్రిప్సుగారు భారతదేశమునకు యాత్ర చేసియుండిరి- కానిమాదానమును భారతీయులు తిరస్కరించినారు- అయినను బ్రిటిషుసామ్రాజ్యము దలిప్రజలతోపాటు భారతీయులు గూడ స్వాతంత్ర్యసభ్యత్వములను పొందవలెనను మానిర్ణయమునప్పటికిని ఏమాత్రముమార్పులేదు-

"ఇకముందుయొక విషయము బ్రిటిషుసామ్రాజ్యము తూనవనిర్మితములకు ఇతరసంస్థలలోపములుగలిగినవైయుండవచ్చును- కాని సకలప్రపంచమునను ఈసామ్రాజ్యమెుకటియే, స్వాతంత్ర్యన్యాయములను రక్షించుచున్న ఉత్తమ సామ్రాజ్యమని నావిశ్వాసము ఇప్పుడున్నచిక్కుపరిస్థితులలో సామ్రాజ్యవిశ్వాసమొక్కటి మాత్రమే మనకువిశ్వాసమునీయగలిగి, గతమహాసంగ్రామానంతరము గడచిన క్లిష్టకాలములో మనకిట్టిసామ్రాజ్యవిశ్వాసము లేకపోవుటచేతనే మనకు నేడిట్టిప్రమాదఘటనలు దాపురించినవి

ఇక, బర్మా, మలయా, సింగపూరు మున్నగునట్టి చక్కనిదేశములను కోల్పోవుటచాల విషాదకరము- ఈదేశములుపోవుటకు కారణములుమియనివిపలువురు చర్చింపవచ్చును- పరిపాలకులుఅసమర్థులైయుండుటగాని ప్రజలురాజభక్తిలేనివారగుటగాని ఆదేశములుపోవుటకు కారణము కాదు- అది మనముచేసిన ఊహాసైన్యశక్తి తయు- పైదేశ ములను మనముయుద్ధమునకు సిద్ధపరచియుంచలేము- బ్రిటిషునౌకాదళము ఆదేశములరక్షించి శాంతినిలకొల్పగలదని యూహించితిమి- అయూహతప్పినది- కావుననే శత్రువు ఆదేశములను కొల్లగొట్టివాటిని బానిసదేశములుగ చేయగలిగినాడు."

మహారాణీగారి మనుమరాలు

శ్రీమంతు గద్వాల సంస్థాన మహారాణీగారైన శ్రీమంతుమహారాణీ ఆదిలక్ష్మీదేవమ్మగారిచిన్నకుమార్తెగారగు శ్రీ జేత్రీలక్ష్మీదేవమ్మగారికి స్త్రీశిశువు జన్మించియున్నది- తల్లిగారును శిశువునుసుఖముగా ఆరోగ్యముగా ఉన్నారు, శిశువుయొక్క జోలికారోహణోత్సవము నుశుక్రవారమునాడు చేయుచున్నారు శ్రీమహారాణీగారికిని శ్రీచిన్నరాణీగారికిని ఈశుభసందర్భములో మా అభినందనములు సమర్పించుకొనుచున్నాము.

"శీలసంరక్షణమే ముఖ్యకర్తవ్యము."

విద్యార్థులకు రాజేంద్రుని హితవు

మే ౨౪ వ తేదిన పాట్నాలోజరిగిన విద్యార్థి సభలో, డాక్టర్ రాజేంద్రప్రసాదుగారుపన్యసించుచు, నేటివిద్యావిధానము లోపభూయిష్టమైయున్నదనియు ఈవిధానమువిద్యార్థుల నైతిక శారీరకాభివృద్ధికెంతమాత్రము తోడ్పడుటలేదనియు, ఈనాటివిద్యార్థులలో నైతికాభివృద్ధులు కొరవడి యుండుటచే వారు యీవిద్యావిధానముపై నాధారపడక తమప్రవర్తనను తామే దిద్దుకొనవలెననియు, జీవితములో సంఘటిల్లుకష్టములనెదుర్కొనుటకు విద్యార్థులు తగినవారుగా లేరనియు, విద్యార్థులందరును గాంధీమహాత్ముని జీవితచరితమును శ్రద్ధగాపఠించి ఆయనను నిదర్శనముగానుంచుకొని సౌశీల్యమునకు ప్రాధాన్యమీయవలెననియు ఉపదేశించిరి-

యుద్ధానంతరము బ్రిటిషువిధానము

బ్రిటిషుపార్లమెంటులార్డ్సు సభలో ఈనెల ౨౦ తేదిన యుద్ధానంతరము బ్రిటిషువారివిధానమెట్లుండవలెనను విషయమున పలువురుసభ్యులు పలువిధములచెప్పిరి- కాలనీలసెక్రెటరీ గు లార్డు క్రాన్బోరన్ గారు సమాధానమిచ్చుచు యుద్ధానంతరము బ్రిటనువిధానమే అట్లాంటికుచార్టర్ అనుదానిలో తెలుపబడియున్నదనియు దానినిప్పుడుఏవిధముగాగాని మార్పవలసిన అవసరములేదనియు చెప్పిరి-

సుల్తానున్ షాఆరా ఆలీయుద్దాన్ని ఘనవిజాంగా కిచ్చినసందర్భములో 3 అమర్దాము వా... కవిసమ్మేళన ... దానికి ... రానున్నవి ... సభకు ఆహూతులుకారాదు వారిలో గెలెంచు ... గౌరవసూచకముగా శ్రీవారి ... ఒకరిఒకరి ... కవితా ... పొచవచ్చును- ఇట్టి వారికి శ్రీవారుబక్షీసులు ...చెందును బహుమతిగా యిచ్చెద మనుచన్నవానినారు

...

సికింద్రాబాదులో రామేశ్వరి ఆర్-పి-ఎ దర్శనము జరిగె- దానినితిలకించుటకు గొ... టుగారును వారిభార్యయువచ్చిరి-అనుబాంబుల వ... బడెను-వాటివాల్పుటకు ... చులను వాటిపైవేయుటముఖ్యము- అవిధముగ ... పైభాగమునుండి ... ఏవిధముగా ... చుకొనవలెనో ఎట్లుదాగుకొనవలెనో చూపించిరి- నీటిఅయిపవెట్టుటకు ... భూమిపైబడిరి- ... చెవులుమూసుకొని నోటతో ... బద్దేవారు తమబద్దపుసు ... బండి ... కట్టివేసి వారున్ను భూమిపైలోరగిలబడిరి- ఈప్రదర్శనములో సికింద్రాబాదులోని కొందరువ్యాపారులు శకిర్సు అధికారులునుచేరియుండిరి-

హిమాలయ ప్రఖ్యాతిగాంచిన

యోగిరాజ్ మహరాజ్

జ్ఞానేశ్వర్ శాయిక — శిష్యులగు

యోగిరాజ్ ప్రొఫెసర్ బి. దాస్

"మెస్మరిజం, హిప్నాటిజం'లలో ప్రసిద్ధుడు"

హైదరాబాదుకు వచ్చినారు.

1936సంనుండి హిందూస్థానములో సంచారముచేయుచు తమ నశ్యక్తియొక్క మహాత్త్వముతో ఆశ్చర్యముగలిగించుచున్నారు.

యోగిరాజ్ గారు ... సిద్ధినందిన వారు వారతమదేవతాశక్తిచే ఎంతభయంకరమగు వ్యాధులైనను అనగా క్షయ, గుదమ్ము వాతదగులు పక్షవాతము, మూర్ఛ, పిచ్చి, చెవుడు, కుష్ఠు, మేహరోగము, గజ్జియా, ఆరెచెవులు మొదలగువాటిచికిత్స చేయుదురు- స్త్రీలుసంతతికి ... ... వ్యాపారము తమ నశ్యక్తిచే కనుగొందురు-తమజాతకముచోడ పూర్తి ...

నోటు: ఎవరికైనను ... ప్రత్యేక యంత్రము యివ్వబడును

కలియుకాలము, ఉదయం 8 నుండి 12, సాయం, 4నుండి 7

జిల్లాలవారు 3 పక్షాలకు రెండురూపాయల మనియార్డరుతోపాటు పంపినచో ప్రశ్నలకు జవాబు టప్పాద్వారా పొందగలరు.

ఇంతకొద్దికాలములోనే చాలా ఖ్యాతిను పొందియున్నారు.

ప్రైవేట్ సెక్రెటరీ- ఆర్ చందర్.

గదినెం 7 రాయల్ హోటల్, నాంపల్లి, హైదరాబాదు- ఫోన్ నెం 3462.

Khon & Sons

చందాదారులకు మనవి

మాచందాదారుల బాబులు, వారియొక్క చందానెంబరు తెలుపుటలేదు, దయచేసి వారివెంట తమచందానెంబరు తెలుపగలరు-

మేనేజరు, గోల్కొండపత్రిక

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L.